సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 186 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 25-09-2026


## ‘ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందనేది బాబుకు తెలుసు’



- వెన్నుపోటు పార్టీ నిజస్వరూపాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తమ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు స్పష్టం చేశారు.
- వచ్చే స్థానిక ఎన్నికల్లో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోకుండా కార్యకర్తలు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని వైఎస్ జగన్ సూచించినట్లు కురసాల పేర్కొన్నారు.

తాడేపల్లి: వెన్నుపోటు పార్టీ నిజస్వరూపాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తమ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు స్పష్టం చేశారు. మిగతా 2లో

## వరదలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ..

# జాగ్రత్తలు తీసుకోండి

### వరదల వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగకూడదు

- భారీ వర్షాలు.. జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసిన చంద్రబాబు
- వర్ష ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి టెలీకాన్ఫరెన్స్
- వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు ఏ అధికారి కూడా అశ్రద్ధ వహించకూడదన్న చంద్రబాబు
- లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశం
- ఆహారం, మంచినీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్న సీఎం
- తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది.
- ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు, మంత్రులు ఆదేశాలు జారీ చేస్తున్నారు.
- తాజాగా వర్ష ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.
- నేడు, రేపు కూడా వర్షాలు కురవనున్నాయనే అంచనా ఉందని.. వివిధ జిల్లాల యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.



తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు మిగతా 2లో

## దానం కేసులో సుప్రీం తీర్పు పార్టీలన్నింటికీ ఓ గుణపాఠం




- దానం వ్యవహారంలో సుప్రీం తీర్పును స్వాగతించిన సీపీఐ నారాయణ
- ఫిరాయింపులపై అన్ని పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచన
- బీజేపీ, బీజేపీ సైతం ఫిరాయింపులను ప్రోత్సాహించాలని విమర్శలు
- ఫిరాయింపుల వల్ల ప్రజాస్వామ్యానికే నష్టమని వ్యాఖ్య
- ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినతరం చేయాలని సూచన

దానం నాగేందర్ అనర్హత కేసులో సుప్రీంకోర్టు తీర్పు పార్టీ ఫిరాయింపులపై కీలక సందేశం ఇచ్చిందని మిగతా 2లో

## ప్రోటోకాల్ దాటి.. జిన్‌పింగ్‌కు ట్రంప్ అరుదైన స్వాగతం

- అమెరికా--చైనా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అరుదైన స్వాగతం పలికారు.
- ప్రత్యేక విమానంలో వాషింగ్టన్ చేరుకున్న జిన్‌పింగ్, ఆయన భార్య పెంగ్ లియువాన్‌లను ట్రంప్, ఆయన సతీమణి మెలానియా స్వయంగా విమానాశ్రయానికి వెళ్లి ఆహ్వానించారు.



అమెరికా--చైనా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అరుదైన స్వాగతం పలికారు. ప్రత్యేక విమానంలో వాషింగ్టన్ చేరుకున్న జిన్‌పింగ్, ఆయన భార్య పెంగ్ లియువాన్‌లను మిగతా 2లో

## రష్యాపై ఆంక్షలు భారత్‌కు ప్రతికూలం

- ఐక్యరాజ్య సమితి సాధారణ సభ సమావేశాల కోసం న్యూయార్క్‌కు విచ్చేసిన భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌బుధవారం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.
- రష్యా నుంచి ముడిచమురు, సహజ వాయువును కొని విదేశాలకు ఎగుమతిచేసే దేశాలపై గరిష్టంగా 100 శాతం పన్నులు విధించేందుకు ట్రంప్ తీసుకొచ్చిన ‘లిండ్సే ఓ గ్రాహమ్ రష్యా, ఇరాన్ ఆంక్షల చట్టం’కారణంగా భారత్‌పై ఆర్థికభారం పడనున్న నేపథ్యంలో ఈ అంశాన్ని రూబియో వద్ద జైశంకర్ ప్రస్తావించారు.



న్యూయార్క్: ఐక్యరాజ్య సమితి సాధారణ సభ సమావేశాల కోసం న్యూయార్క్‌కు విచ్చేసిన భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ బుధవారం అమెరికా విదేశాంగ మంత్రి మిగతా 2లో

## హిందువులంతా కలిసి ఖైరతాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను రాజకీయ నిమజ్జనం చేద్దాం




- ఖైరతాబాద్ ఉప ఎన్నిక అనివార్యం అని ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు సిగ్గుతో తలదించుకోవాలని ఆయారాం, గయారాం...ఫిర్ ఘర్ వాపస్ ఇదేనా మీ మీ సంస్కృతి అని ప్రశ్నించారు.

ఖైరతాబాద్ ఉప ఎన్నిక అనివార్యం అని ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు సిగ్గుతో తలదించుకోవాలని ఆయారాం, గయారాం...ఫిర్ ఘర్ వాపస్ ఇదేనా మీ మీ సంస్కృతి అని ప్రశ్నించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై మిగతా 2లో

## దసరాలోపు పూర్తి సామర్థ్యంతో

# విద్యుదుత్పత్తి చేయాలి

### యాదాద్రి థర్మల్‌కు ‘బొగ్గు ఎలా’?

- జీ9 బొగ్గు లభ్యత లేకపోతే అదే సాంకేతికతతో ప్లాంట్ ఎందుకు నిర్మించారు.
- బొగ్గు సరఫరాతో రాష్ట్రంపై రూ. 40 వేల కోట్ల అదనపు భారం
- పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ
- ఆ లక్ష్యంతో గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు
- ప్రగతిని కొత్త శిఖరాలకు చేర్చే చరిత్రాత్మక ఘట్టం
- దేశ, విదేశాల్లో రోడ్‌షోలు నిర్వహించాలని నిర్ణయం
- డిప్యూటీ సీఎం భట్టి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష
- మంత్రులు ఉత్తమ్, శ్రీధర్‌బాబు, అజహరుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ హాజరు
- యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పూర్తి స్థాయిలో విద్యుదుత్పత్తి జరగకపోవడానికి కారణాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అధికారులను ప్రశ్నించారు.
- ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలో బుధవారం విద్యుత్ శాఖపై నిర్వహించిన సమీక్షలో యాదాద్రి థర్మల్ కేంద్రం నిర్మాణం, బొగ్గు లభ్యత, రవాణా వ్యయం, సింగరేణి పరిస్థితులు, రాష్ట్రంపై పడుతున్న అదనపు ఆర్థిక భారం తది తర అంశాలపై చర్చించారు.



యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పూర్తి స్థాయిలో విద్యుదుత్పత్తి జరగకపోవడానికి కారణాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అధికారులను ప్రశ్నించారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలో బుధవారం విద్యుత్ శాఖపై నిర్వహించిన సమీక్షలో యాదాద్రి థర్మల్ కేంద్రం నిర్మాణం, బొగ్గు లభ్యత, రవాణా వ్యయం, సింగరేణి పరిస్థితులు, రాష్ట్రంపై పడుతున్న అదనపు ఆర్థిక భారం తది తర అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో యాదాద్రి ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడిపించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

జీ9 బొగ్గు అవసరం

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తికి జీ9 నాణ్యత కలిగిన బొగ్గు అవసరమని అధికారులు సమీక్షలో వివరించారు. అయితే సింగరేణి బొగ్గు గనుల్లో ప్రస్తుతం జీ9 బొగ్గును ఉత్పత్తి చేసే బ్లాకులు లేవని తెలిపారు. సమీప భవిష్యత్తులో మిగతా 2లో

## లోతట్టు ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించండి



- కాకినాడ జిల్లాలో కుండపోత వర్షాలు.. అధికారులకు పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు
- కాకినాడ జిల్లాలో భారీ వర్షాలపై కలెక్టర్‌తో ఫోన్‌లో సమీక్షించిన పవన్ కల్యాణ్
- వర్షాలు తగ్గే వరకు యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- జిల్లాలో 1,885 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడ కలెక్టర్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గంలోని సుద్దగడ్డ వాగు ముంపుపై పవన్ ఆరా తీశారు. ఉప్పాడ తీర ప్రాంతంలో పరిస్థితుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు మిగతా 2లో

## పర్యావరణ సుస్థిరతతో డేటా సెంటర్ల వృద్ధిని

# సమతుల్యం చేస్తున్న ఆంధ్రప్రదేశ్

### పోలవరం ఎడమ కాలువ ద్వారా వాటి నీటి అవసరాలను తీరుస్తున్నాం

- డేటా సెంటర్ల పర్యావరణ ప్రభావంపై ఆందోళనలను ప్రస్తావించిన ఏపీ మంత్రి నారా లోకేష్
- ఢిల్లీలో ‘పబ్లిక్ అఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా’ నిర్వహించిన ఒక ప్రత్యేక చర్చా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.



ఢిల్లీలో ‘పబ్లిక్ అఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా’ నిర్వహించిన ఒక ప్రత్యేక చర్చా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, డేటా సెంటర్ల వల్ల కలిగే మిగతా 2లో

## కాంగ్రెస్ సర్కార్ కోల్ స్కామ్.. రేవంత్ పాలనలో అంధకారంలోకి తెలంగాణ



సాగుకు ఆరు గంటల కరెంటే!

జెన్‌కోకు నాసిరకం బొగ్గు వల్లే ఉత్పత్తి విఘాతం,,

రేవంత్ పాలనలో విద్యుత్తు అస్తవ్యస్తం

థర్మల్ పవర్ స్టేషన్లలో నిజానిజాలు తేల్చేందుకు నేడు బీఆర్ఎస్ బృందాల పరిశీలన: కేటీఆర్

రాష్ట్రంలోని రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ సీనియర్ నేతల ఆధ్వర్యంలో ఆరు బృందాలు గురువారం విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్ల పరిశీలనకు వెళ్తాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ప్రకటించారు. మిగతా 2లో

## రెండున్నరేళ్ల చంద్రబాబు పాలనలో వైఫల్యాలను, ప్రజలకు జరిగిన

# వెన్నుపోట్లను ప్రజలకు వివరించాలి.

### బాబు కుట్రలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి

- ‘స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలి.
- అభ్యర్థుల ఖరారు.. ఎన్నికల వ్యూహాల పై స్పష్టత
- ఏపీలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున బలమైన, మంచి అభ్యర్థులను వేగంగా గుర్తించాలని పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లకు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సూచించారు.
- పార్టీని ఒక్కతాటిపైకి తీసుకు వచ్చి ఎన్నికల్లో ముందుకు నడపాలి.. స్థానిక నాయకత్వాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బలోపేతం చేయాలని వైఎస్ జగన్ ఆదేశించారు.



ఏపీలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున బలమైన, మంచి అభ్యర్థులను వేగంగా గుర్తించాలని పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లకు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సూచించారు. పార్టీని ఒక్కతాటిపైకి తీసుకు వచ్చి ఎన్నికల్లో ముందుకు నడపాలి.. స్థానిక నాయకత్వాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బలోపేతం చేయాలని వైఎస్ జగన్ ఆదేశించారు. పోలీసుల బలంతో, అడ్డదారుల్లో ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతారు. మిగతా 2లో

కర్నూలు సీమకిరణం నంద్యాల
తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



## ప్రోటోకాల్ దాటి.. జిన్‌పింగ్‌కు ట్రంప్ అరుదైన స్వాగతం

ట్రంప్, ఆయన సతీమణి మెలానియా స్వయంగా విమానాశ్రయానికి వెళ్లి ఆహ్వానించారు. దాదాపు ఆరు దశాబ్దాల తర్వాత.. అమెరికా గడ్డపై ఓ విదేశీ నేతకు లభించిన అత్యంత అరుదైన స్వాగతంగా దీని గురించి చర్చ నడుస్తోంది.జాయింట్ బేస్ ఆండ్రూస్ ఎయిర్‌బేస్‌లో జిన్‌పింగ్ విమానం దిగగానే రెడ్ కార్పెట్‌పైకి వచ్చిన ట్రంప్ దంపతులు ఆయనకు కరచాలనం చేసి స్వాగతం పలికారు. 21 మంది సభ్యులతో కూడిన గౌరవ వందనం, సైనిక బ్యాండ్, రెండు బి-1 బాంబర్ విమానాల విన్యాసంతో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ట్రంప్, జిన్‌పింగ్ కొద్దిసేపు మాట్లాడుకుని అనంతరం ఫొటోలకు పోజులిచ్చారు. ఈ మూడు రోజుల పర్యటనలో గురువారం వైట్‌హౌస్‌లో అధికారిక స్వాగత కార్యక్రమం, సైనిక పరేడ్, ద్వైపాక్షిక చర్చలు, స్టేట్ డిన్నర్ జరగనున్నాయి.ఓ విదేశీ నేతను అమెరికా అధ్యక్షుడు ఈ స్థాయిలో స్వయంగా స్వాగతించడం.. అదీ సుమారు ఆరు దశాబ్దాల తర్వాత కావడంతో చర్చనీయాంశంగా మారింది. ఇంతకు ముందు అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నడీ 1962లో పలువురు విదేశీ నేతలను వ్యక్తిగతంగా స్వాగతించారు. ఆ తర్వాత బుష్, ఒబామా కాలంలో పోప్‌లను మాత్రం స్వాగతించారు. పోటోకాల్ పేరిట అధ్యక్షుడిని మినహాయించి.. విదేశీ నేతలకు అధికార యంత్రాంగం వెల్‌కమ్ చెప్పటం అక్కడ ఆనవాయితీగా మారిపోయింది. అయితే జిన్‌పింగ్ కోసం ట్రంప్ ఇప్పుడు దానిని చెరిపేశారు.అమెరికా అధ్యక్షులు సాధారణంగా విదేశీ నేతలను విమానాశ్రయానికి వెళ్లి స్వయంగా ఆహ్వానించరు. జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో ఇలాంటి స్థాయి స్వాగతాలు అత్యంత అరుదు. జిన్‌పింగ్ పర్యటనకు ముందు ట్రంప్ అక్కడికి వెళ్లి స్వయంగా స్వాగతం పలకనున్నట్లు అమెరికా అధికారులు ప్రకటించడంతోనే ఆసక్తి నెలకొంది.ఈ పర్యటనకు మరో ప్రత్యేకత ఉంది.

## రష్యాపై ఆంక్షలు భారత్‌కు ప్రతికూలం

మార్కో రూబియోతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రష్యా నుంచి ముడిచమురు, సహజ వాయువును కొని విదేశాలకు ఎగుమతిచేసే దేశాలపై గరిష్టంగా 100 శాతం పన్నులు విధించేందుకు ట్రంప్ తీసుకొచ్చిన 'లిండ్సే ఓ గ్రాహమ్ రష్యా, ఇరాన్ ఆంక్షల చట్టం'కారణంగా భారత్‌పై ఆర్థికభారం పడనున్న నేపథ్యంలో ఈ అంశాన్ని రూబియో వద్ద జైశంకర్ ప్రస్తావించారు. కొత్త చట్టంతో భారత ప్రయోజనాలు ఏ విధంగా దెబ్బతింటాయో, అది ఏ విధంగా తమ దేశానికి ప్రతికూలమో రూబియోకు జైశంకర్ వివరించారు. ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యంపై జైశంకర్‌తో చర్చలు సానుకూల వాతావరణంలో కొనసాగాయని రూబియో 'ఎక్స్'లో వెల్లడించారు.

## హిందువులంతా కలిసి ఖైరతాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను రాజకీయ నిమజ్జనం చేద్దాం

ఇవాళ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. సుప్రీంకోర్టు తీర్పుతో చెంప దెబ్బ కొట్టినా మీకు సిగ్గు రాదా? ఇప్పటికి కూడా ఎవరికి వారే తమ విజయంగా భావిస్తారా? మీ అవకాశవాద, అధికార రాజకీయాల కోసం ఫిరాయింపులను ప్రోత్సహిస్తారా? అని నిలదీశారు.

ఈ తీర్పు చెంపపెట్టు:

మీ అవకాశవాద, ఫిరాయింపు రాజకీయాలకు సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని ఈ తీర్పును కొన్ని మీడియా సంస్థలు వక్రీకరిస్తున్నాయన్నారు. ఖైరతాబాద్ అనర్హత కేసులో వాస్తవాలు ప్రజలకు చెప్పాలన్నారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి ఇంకో పార్టీపై పోటీ చేయడాన్ని ఏమనాలి అనైతిక, ఫిరాయింపుల వ్యవహారాలకు పాల్పడ వారికి ఇదే గతి వర్తిస్తుందనే సంకేతాలను పంపిద్దామన్నారు. హిందూ బంధువులంతా కాంగ్రెస్, బీఆర్ఎస్?ను రాజకీయ నిమజ్జనం చేద్దామని పిలుపునిచ్చారు.

## లోతట్టు ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించండి

ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తీవ్ర వర్షాల కారణంగా రోడ్లపై కూలిన చెట్లను తక్షణమే తొలగించి రాకపోకలు పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు డీ వాటరింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.తీవ్ర వాయుగుండం ప్రభావంతో కాకినాడ జిల్లావ్యాప్తంగా కురుస్తున్న అత్యంత భారీ వర్షాల నేపథ్యంలో, అధికార యంత్రాంగం మరో రెండు రోజుల పాటు అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేవరకు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై ఆయన జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్‌తో ఫోన్‌లో మాట్లాడి సమీక్ష నిర్వహించారు.గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, జలాశయాల్లో నీటి మట్టాలు, విద్యుత్, తాగునీటి సరఫరా, పంట నష్టం, మత్స్యకారుల భద్రత వంటి పలు కీలక అంశాలపై పవన్ కల్యాణ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడిచిన రెండు రోజుల్లో జిల్లావ్యాప్తంగా సగటున 117.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, 15 ప్రాంతాల్లో రహదారులపై చెట్లు కూలగా వాటిని తక్షణం తొలగించామని కలెక్టర్ వివరించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం జిల్లాలో సుమారు 1,885 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని 24 గంటలూ సమీక్షిస్తున్నామని, ప్రస్తుతం అంతా అదుపులోనే ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, వరద ముప్పు, సహాయక చర్యలపై అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. "జిల్లాలో ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆకస్మిక వరదల ముప్పు పొంచి ఉందని హెచ్చరికలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, ముంపునకు గురయ్యే గ్రామాలు, కాలనీలపై నిరంతరం దృష్టి సారించాలి. అవసరమైన చోట తక్షణమే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి" అని స్పష్టం చేశారు.పారిశుద్ధ్య నిర్వహణకు ఆటంకం కలగకుండా, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోకుండా పంపుల సహాయంతో ఎప్పటికప్పుడు డీ-వాటరింగ్ చేయాలని ఆదేశించారు. ఈదురు గాలులకు కూలిన చెట్లను వెంటనే తొలగించి, రవాణా వ్యవస్థను పునరుద్ధరించాలన్నారు. విద్యుత్, తాగునీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని సూచించారు. ఏలేరు, తాండవ, పంపా, సుబ్బారెడ్డి సాగర్ జలాశయాల్లో నీటి మట్టాలను నిరంతరం గమనిస్తూ, అవసరమైతే దిగువ ప్రాంతాల ప్రజలను ముందస్తుగా హెచ్చరించాలని చెప్పారు.వర్షాలు తగ్గిన వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని కచ్చితంగా అంచనా వేయాలని, ఆ నివేదికను ప్రభుత్వానికి పంపి రైతులకు వెంటనే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఆస్తి నష్టం జరిగిన బాధితులకు కూడా తక్షణ సహాయం అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. తన నియోజకవర్గమైన పిఠాపురం పరిధిలోని సుద్దగడ్డ వాగు ముంపు ప్రాంతాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని కోరారు. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున, ఉప్పాడ తీర ప్రాంతంలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వాయుగుండం ప్రభావం పూర్తిగా తొలగిపోయే వరకు మత్స్యకారులెవరూ సముద్రంలోకి వేటకు వెళ్లకుండా కఠినమైన హెచ్చరికలు అమలు చేయాలన్నారు. జిల్లాలో పరిస్థితి తిరిగి సాధారణ స్థితికి వచ్చేంత వరకు యంత్రాంగం ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండి ప్రజలకు అండగా నిలవాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు

## 'ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందనేది బాబుకు తెలుసు'

వచ్చే స్థానిక ఎన్నికల్లో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోకుండా కార్యకర్తలు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని వైఎస్ జగన్ సూచించినట్లు కురసాల పేర్కొన్నారు. దీనిలో భాగంగా బలమైన అభ్యర్థుల ఎంపికను ప్రారంభించాలని వైఎస్ జగన్ చెప్పారరన్నారు. ఈ మేరకు పార్టీ నేతలకు, కార్యకర్తలకు 24 గంటుల అందుబాటులో ఉంటానని వైఎస్ జగన్ తమకు హామీ ఇచ్చారన్నారు.తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి మీడియాతో కురసాల మాట్లాడుతూ.. 'చంద్రబాబు మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారు. వెన్నుపోటు పార్టీ వైఫల్యాలను గడపగడపకు తీసుకెళ్లాలని వైఎస్ జగన్ సూచించారు. స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు.. పోలీసులను, అధికారులను అస్త్రంగా వాడే అవకాశం ఉంది. చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టేందుకు శ్రేణులు సన్నద్ధం కావాలని వైఎస్ జగన్ చెప్పారు. స్థానిక ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా జరిగేలా అధికారులు చూడాలి. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఎంపిక చేసిన తర్వాత బాబు బెదిరించే అవకాశం కూడా ఉంది. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందనేది బాబుకు తెలుసు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు తన టక్కుటమారా విద్యలు ప్రయోగిస్తారు. హోంమంత్రి హోంమంత్రిగా కంటే కూడా టీడీపీ అధికార ప్రతినిధిగా మాట్లాడుతున్నారు. జగన్ నామస్మరణ చేయకుండా కూటమి నేతలకు పూట గడవడం లేదు. సాయికృష్ణ లాకప్‌డెత్‌మీద ఎంత మేకప్ వేద్దామనుకున్నా కూటమికి కుదరలేదు. బూడిదైనా ఇప్పించండని సాయికృష్ణ తల్లి వేడుకుంది. సాయికృష్ణ కేసులో సుప్రీంకోర్టు మాట్లాడితే హోంమంత్రి ఎందుకు మాట్లాడరు. హోంమంత్రి తీరు అబద్ధాలను ప్రచారం చేసేలా ఉంది. సాయికృష్ణ లాకప్‌డెత్ కేసులో డీజీపీ నిద్ర పోతున్నారా అని కోర్టు అడిగిన విషయం గుర్తు లేదా? అని కురసాల ప్రశ్నించారు.

## దానం కేసులో సుప్రీం తీర్పు పార్టీలన్నింటికీ ఓ గుణపాఠం

సీపీఐ సీనియర్ నేత కె.నారాయణ అన్నారు. దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసిన విషయం తెలిసిందే. తెలంగాణ హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునే అవసరం లేదని స్పష్టం చేసింది. 2023లో బీఆర్ఎస్ టికెట్‌పై ఖైరతాబాద్ నుంచి గెలిచిన నాగేందర్.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై అనర్హత వేటు పడింది. ఈ తీర్పును ఒక్క దానం నాగేందర్ వ్యవహారానికే పరిమితం చేయకూడదని నారాయణ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న తీరుపై ఆత్మపరిశీలన జరగాలని సూచించారు. తీర్పు వెలువడిన వెంటనే బీజేపీ సంబరాలు చేసుకోవడాన్ని ఆయన తప్పుపట్టారు. దేశంలో, వివిధ రాష్ట్రాల్లో పార్టీ మార్పులను ప్రోత్సహించిన చరిత్ర బీజేపీకి కూడా ఉందని విమర్శించారు. ఇప్పుడు ఫిరాయింపులపై నీతులు చెప్పడం సరికాదని అన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యేల చేరికలపై బీఆర్ఎస్ విమర్శలు చేస్తోందని నారాయణ పేర్కొన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్న విషయాన్ని కూడా గుర్తు చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలు గతంలో చేసిన ఫిరాయింపులపై పరస్పరం ఆరోపణలు చేసుకోవడం కంటే తమ వైఖరిని సమీక్షించుకోవాలని సూచించారు. రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాల వల్ల చివరికి ప్రజాస్వామ్య వ్యవస్థకే నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దానం నాగేందర్ కేసులో వచ్చిన తీర్పు భవిష్యత్ ఫిరాయింపు కేసులకు మార్గదర్శకంగా నిలవాలని నారాయణ ఆకాంక్షించారు.

# దసరాలోపు పూర్తి సామర్థ్యంతో విద్యుదుత్పత్తి చేయాలి

సింగరేణి నుంచి జీ9 బొగ్గు అందుబాటులోకి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితిపై సీఎం, డిప్యూటీ సీఎం తీవ్రంగా ప్రశ్నించినట్లు తెలిసింది. జీ9 బొగ్గు లభ్యతే సమస్యగా ఉన్నప్పుడు అదే నాణ్యతకు అనుగుణంగా సాంకేతికతను ఉపయోగించి యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఎందుకు నిర్మించాల్సి వచ్చిందని అధికారుల నుంచి వివరాలు కోరారు. ప్లాంట్ నిర్మాణ సమయంలో బొగ్గు లభ్యత, భవిష్యత్తులో అవసరాలు, రవాణా వ్యయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారా? లేకపోతే ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించినట్లు సమాచారం. సాగుకు కేవలం సోలార్ విద్యుత్ మాత్రమే సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వం డిస్కంలకు సూచించిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు.

పిట్‌హెడ్ విధానంపై ప్రశ్నలు

సాధారణంగా బొగ్గు గనుల సమీపంలోనే థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే బొగ్గు రవాణా వ్యయం తగ్గుతుంది. దీనినే పిట్‌హెడ్ విధానం అంటారు. అయితే యాదాద్రి థర్మల్ కేంద్రాన్ని బొగ్గు గనులకు దూరంగా ఎందుకు ఏర్పాటు చేశారనే అంశంపైనా సీఎం, డిప్యూటీ సీఎం అధికారులను నిలదీశారు. యాదాద్రి ప్లాంట్‌ను పిట్‌హెడ్ ప్రాంతంలో కాకుండా దూరంగా ఏర్పాటు చేయడం వల్ల బొగ్గును రైలు, ఇతర రవాణా మార్గాల ద్వారా తరలించాల్సి వస్తోందని, దీంతో విద్యుత్ ఉత్పత్తి వ్యయం పెరుగుతోందని అధికారులు వివరించినట్లు తెలిసింది. ప్లాంట్ నిర్మాణ సమయంలోనే ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్నారా? దూరంగా నిర్మించడం వల్ల రాష్ట్రానికి దీర్ఘకాలంలో ఎంత అదనపు భారం పడుతుందనే దానిపైనా వివరాలు సమర్పించాలని సీఎం సూచించారు.

రాజకీయ కారణాలతోనేనా?

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని పిట్‌హెడ్ ప్రాంతంలో ఏర్పాటు చేయకుండా దూరంగా నిర్మించడానికి గతంలో రాజకీయ కారణాలే ప్రధానంగా ఉన్నాయని అధికారులు సమీక్షలో వెల్లడించినట్లు సమాచారం. దీనిపై సీఎం, డిప్యూటీ సీఎం మరిన్ని వివరాలు అడిగినట్లు తెలిసింది. బొగ్గు గనుల నుంచి దూరంగా ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల ప్రస్తుతం బొగ్గు రవాణా, సరఫరా వ్యయం రాష్ట్ర ఖజానాపై భారంగా మారిందని అధికారులు వివరించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గును తరలించి సరఫరా చేయడం వల్ల తెలంగాణపై రూ.40 వేల కోట్ల అదనపు భారం పడుతోందని అధికారులు సమీక్షలో తెలిపారు. బొగ్గు ధరతోపాటు రవాణా, ఇతర సంబంధిత ఖర్చులు కూడా విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని పెంచుతున్నట్లు వివరించారు. ఇంత భారీ ఆర్థిక భారం పడుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో బొగ్గును సమకూర్చుకునే మార్గాలను అన్వేషించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా దీర్ఘకాలిక బొగ్గు సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసినట్లు సమాచారం.

సింగరేణి నుంచి జీ9పై ఆరా

సింగరేణి నుంచి యాదాద్రికి అవసరమైన జీ9 బొగ్గును సమకూర్చే అవకాశాలపై సీఎం, డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా ఆరా తీశారు. సింగరేణిలో జీ9 బొగ్గు ఉత్పత్తి చేసే బ్లాకులు ప్రస్తుతం లేకపోవడంతో తక్షణ సరఫరా సాధ్యం కాదని అధికారులు తెలిపారు. కొత్త బొగ్గు బ్లాకుల అభివృద్ధి, వేలం ప్రక్రియ తదితర అంశాలపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. గత ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోవడం వల్ల అవసరమైన నాణ్యత కలిగిన బొగ్గును సింగరేణి నుంచి సమకూర్చుకునే పరిస్థితి ఏర్పడలేదని అధికారులు వివరించినట్లు సమాచారం. ఇప్పటికే సింగరేణిలో 14 బొగ్గు బ్లాకులు మూతపడ్డాయని కూడా అధికారులు తెలిపారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో బొగ్గు కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు.

కోల్ ఇండియా నుంచి కొనుగోలు

ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు పెరుగుతున్నందున తక్షణమే ప్రత్యామ్నాయ బొగ్గు వనరులను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. మహానది కోల్‌ఫీల్డ్స్, కోల్ ఇండియా నుంచి బొగ్గు కొనుగోలు చేసేందుకు చర్యలు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. యాదాద్రి థర్మల్ కేంద్రానికి అవసరమైన బొగ్గు నిరంతరంగా అందేలా సరఫరా వ్యవస్థను రూపొందించాలని చెప్పారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని బొగ్గు కేటాయింపులు, సరఫరా అంశాలను వేగంగా పరిష్కరించుకోవాలని సీఎం సూచించారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డితో తక్షణమే చర్చించాలని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు సూచించారు.

# వరదలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ.. జాగ్రత్తలు తీసుకోండి

సీఎం చంద్రబాబు, మంత్రులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. తాజాగా వర్ష ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నేడు, రేపు కూడా వర్షాలు కురవనున్నాయనే అంచనా ఉందని.. వివిధ జిల్లాల యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాలతో ఎక్కడైనా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడితే క్షేత్రస్థాయికి వెళ్లి చక్కదిద్దాలని సూచించారు.నీటి ఉధృతితో రోడ్లు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం ఏర్పడిన చోట వెంటనే పునరుద్ధరించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. వర్షానికి కొండచరియలు విరిగిపడే చోట నివాసితులను అప్రమత్తం చేయాలని... అవసరమైతే తరలించాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాలో ఎక్కడా అంతరాయం కనిపించకూడదన్నారు. కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసుకుని క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని ఆదేశించారు. చెరువులు నింపడంపై దృష్టి సారించడంతో పాటు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.క్షేత్రస్థాయి నుంచి ఎలాంటి సాయం కోరినా వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలను కూడా సేకరించాలని తెలిపారు. పలు ప్రాంతాల్లో భారీ గాలులు వీచడంతో విరిగిపడ్డ చెట్లను వెంటనే తొలగించి రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వరదలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ దానికి అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లను సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఏపీలో తీవ్ర వాయుగుండం కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన అత్యవసర టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సహాయక చర్యలు, ముందస్తు ప్రాణ నష్ట నివారణ చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.వాతావరణం పూర్తిగా అనుకూలించి వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ఏ ఒక్క అధికారి కూడా అశ్రద్ధ వహించకూడదని సూచించారు. జలాశయాలు, నదుల్లో పెరుగుతున్న నీటిమట్టాలను, ఇన్-ఫ్లోలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలని స్పష్టం చేశారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులదేనని తేల్చి చెప్పారు.వరద ముంపునకు గురైన బాధితులకు నాణ్యమైన ఆహారం, మంచినీరు, అత్యవసర వైద్య సదుపాయాలు మరియు మందులు నిరంతరం అందుబాటులో ఉంచాలన్నారు. ఈదురు గాలుల వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. అంతేకాకుండా, వర్షాలు తగ్గిన వెంటనే పంట నష్టంపై కచ్చితమైన అంచనాలు రూపొందించి నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం అండగా నిలుస్తుందనే నమ్మకం కలిగించాలని కలెక్టర్లకు తేల్చి చెప్పారు.

టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ

నేడు, రేపు కూడా వర్షాలు కురవనున్నాయనేది అంచనా... వివిధ జిల్లాల యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలి.వర్షాలతో ఎక్కడైనా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడితే క్షేత్రస్థాయికి వెళ్లి చక్కదిద్దాలి.నీటి ఉధృతితో రోడ్లు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం ఏర్పడిన చోట వెంటనే పునరుద్ధరించాలి.వర్షానికి కొండ చరియలు విరిగిపడే చోట నివాసితులను అప్రమత్తం చేయండి... అవసరమైతే తరలించండి.సుకోవాలి.చెరువులు నింపడంపై ఫోకస్ పెట్టడంతో పాటు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టండి. క్షేత్రస్థాయి నుంచి ఎలాంటి సాయం కోరినా వెంటనే స్పందించాలి. ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలను కూడా సేకరించాలి. పలు ప్రాంతాల్లో భారీ గాలులు వీచడంతో విరిగిపడ్డ చెట్లను వెంటనే తొలగించి రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలి.వరదలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ దానికి అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలి. రాష్ట్రానికి తీవ్రవాయుగుండం ముప్పు ఉండటంతో సీఎం చంద్రబాబు అధికారులను అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితి, సహాయక చర్యలపై పలు జిల్లాల కలెక్టర్లతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వాతావరణం అనుకూలించి, వర్షాలు పూర్తిగా తగ్గే వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. రిజర్వాయర్లు, నదుల్లోకి వచ్చే వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని సూచించారు. వరద ఉధృతి పెరిగే అవకాశం ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని ఆదేశించారు.ఎక్కడా ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు ప్రణాళికలతో వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. వరదముంపునకు గురైన ప్రాంతాల్లోని ప్రజలకు తాగునీరు, నాణ్యమైన ఆహారం, అవసరమైన మందులు అందించాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. చెట్లు పడిపోయి విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలన్నారు. ముఖ్యంగా శ్రీసిటీలో క్యాటర్‌పిల్లర్ గ్రీన్‌ఫీల్డ్ ఫెసిలిటీ, సీఎం సొంత నియోజకవర్గం కుప్పంలో పలు పరిశ్రమలకు భూ కేటాయింపులకు పచ్చజెండా ఊపిన కేబినెట్.. పల్నాడు జిల్లా దాచేపల్లిలో ఏర్పాటవుతున్న మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రతిష్టాత్మక గ్రీన్‌ఫీల్డ్ సిమెంట్ యూనిట్‌కు భారీ ప్రోత్సాహకాలను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది.దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ పారిశ్రామిక దిగ్గజమైన మై హోమ్ గ్రూప్ పల్నాడు రీజియన్‌లో ఏర్పాటు చేయనున్న ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్లాంట్ రాష్ట్ర మౌలిక రంగానికి కీలక ఊతంగా నిలవనుంది.

# పర్యావరణ సుస్థిరతతో డేటా సెంటర్ల వృద్ధిని సమతుల్యం చేస్తున్న ఆంధ్రప్రదేశ్

పర్యావరణ ప్రభావంపై ఉన్న ఆందోళనలను పరిష్కరిస్తూనే, వాటిని అభివృద్ధి చేసే విషయంలో రాష్ట్రం అనుసరిస్తున్న విధానాన్ని ఆయన వివరించారు.డేటా సెంటర్ల వల్ల పర్యావరణంపై తీవ్ర భారం పడుతుందన్న ఆందోళనలకు స్పందిస్తూ, డేటా సెంటర్ల వృద్ధి పర్యావరణపరంగా సుస్థిరంగా ఉండేలా చూసేందుకు ఆంధ్రప్రదేశ్ సమగ్ర విధానాన్ని అనుసరిస్తోందని మంత్రి లోకేష్ తెలిపారు.డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్తులో కనీసం 70 శాతం సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ మరియు బ్యాటరీ ఆధారిత వనరుల వంటి పునరుత్పాదక వనరుల నుండే పొందాలన్నది రాష్ట్రం యొక్క ప్రాథమిక నిబంధన అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.నీటి అవసరాల విషయానికి వస్తే, విశాఖపట్నంలో డేటా సెంటర్ల క్లస్టర్‌ను అభివృద్ధి చేస్తున్నామని, పోలవరం ఎడమ కాలువ ద్వారా వాటి నీటి అవసరాలను తీరుస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు. లేకపోతే బంగాళాఖాతంలో కలిసిపోయే నీటిని పోలవరం ప్రాజెక్ట్ ద్వారా వినియోగించుకుని, డేటా సెంటర్ల అవసరాల కోసం విశాఖపట్నం వైపు మళ్లించడం జరుగుతుందని ఆయన వివరించారు.డీశాలినేషన్ (సముద్రపు నీటిని మంచినీరుగా మార్చే) ప్లాంట్ల ఏర్పాటుకు డేటా సెంటర్ కంపెనీలను రాష్ట్రం ప్రోత్సహిస్తోందని, ఇప్పటికే ఒక కంపెనీ అటువంటి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోందని మంత్రి లోకేష్ తెలిపారు.సుస్థిరమైన డేటా సెంటర్ల అభివృద్ధికి విద్యుత్, నీరు మరియు ఇతర పర్యావరణపరమైన అవసరాలను సమగ్రంగా పరిష్కరించడం అత్యవసరమని ఆయన నొక్కి చెప్పారు. ఇటువంటి సమగ్ర విధానం అవసరమని, ఇది డేటా సెంటర్ల పెట్టుబడులను ఆకర్షించడంలో మరియు అభివృద్ధి చేయడంలో రాష్ట్రాలకు విజయవంతం కావడానికి సహాయపడుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.ఢిల్లీలో పబ్లిక్ అఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా (గ్రాఫ్×) నిర్వహించిన ఫైర్‌సైడ్ చాట్‌లో ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, అభివృద్ధి ఫలాలు నిరుపేదలకు కూడా చేరేలా చూడటమే లక్ష్యంగా రాష్ట్రం అమలు చేస్తున్న 'పి4' (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం) నమూనాను ప్రముఖంగా ప్రస్తావించారు.పి4 నమూనాతో సమ్మిళిత వృద్ధిపై దృష్టి సారిస్తున్నామని, కేవలం డబ్బుతోనే పేదరికపు రేఖకు దిగువన ఉన్న ప్రజల జీవితాలను మార్చలేమని ఆయన అన్నారు. ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడంలో ఆలోచనలు, అవగాహన, మార్గదర్శకత్వం, పారిశ్రామిక అనుభవం కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కుప్పం నుండే మంత్రి లోకేష్ ఒక ఉదాహరణను ఉదహరించారు. అక్కడ గతంలో ఇటుకల ఫ్యాక్టరీలో పనిచేసిన ఒక మహిళ, ఇప్పుడు సొంతంగా ఒక ఫ్యాక్టరీని నడుపుతూ 20 మందికి ఉపాధి కల్పిస్తోంది. కేవలం ?60,000 పెట్టుబడితో, అకౌంటింగ్, కొత్త మార్కెట్లను గుర్తించడం, ఉత్పత్తుల అమ్మకం, మార్కెటింగ్ వంటి విషయాలపై అందించిన మార్గదర్శకత్వంతో ఏడాదిలోనే ఈ మార్పు సాధ్యమైందని ఆయన అన్నారు.పారిశ్రామిక భాగస్వామ్యం యొక్క నిజమైన విలువ, వ్యాపార నాయకుల అనుభవాన్ని, జ్ఞానాన్ని క్షేత్రస్థాయి ప్రజలతో పంచుకోవడంలోనే ఉందని ఆయన అన్నారు. అటువంటి ఆచరణాత్మక జ్ఞానం గ్రామీణ సమాజాలకు చేరాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.తన విస్తృత మానవ వనరుల అభివృద్ధి పోర్ట్‌ఫోలియోలో భాగంగా, పాఠశాలలను దత్తత తీసుకోవడంలో కంపెనీల భాగస్వామ్యం పెరుగుతోందని కూడా ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.

# రెండున్నరేళ్ల చంద్రబాబు పాలనలో వైఫల్యాలను, ప్రజలకు జరిగిన వెన్నుపోట్లను ప్రజలకు వివరించాలి.

వాటిని ఎదుర్కొనేందుకు అన్నిరకాలుగా సిద్ధం కావాలన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సమావేశమయ్యారు . ప్రజా పోరాటాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ వ్యూహం తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో నేతలు బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అయోధ్య రామిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు సహా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ..'స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలి. ఎన్నికల్లో పోటీ చేసేందుకు బలమైన అభ్యర్థులను గుర్తించాలి. అభ్యర్థుల ఎంపికలో మనం తీసుకునే నిర్ణయాలు రేపు వచ్చే ఎన్నికల్లో ఉపయోగపడాలి. పార్టీలో అందరితో మాట్లాడి అందరి అభిప్రాయాలు తీసుకోండి. పలు దఫాలుగా వారితో చర్చించి అభ్యర్థుల జాబితాను తయారు చేయండి. పార్టీని ఒక్కతాటిపైకి తీసుకు వచ్చి ఎన్నికల్లో ముందుకు నడపాలి. స్థానిక నాయకత్వాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బలోపేతం చేయాలి.రెండున్నరేళ్ల చంద్రబాబు పాలనలో వైఫల్యాలను, ప్రజలకు జరిగిన వెన్నుపోట్లను ప్రజలకు వివరించాలి. ప్రతి గడప వద్దకూ వెళ్లి, మన పాలనలో మంచి జరిగిన విషయాలను చెప్పాలి. అలాగే, కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న వెన్నుపోటు, దారుణాలను వివరించాలి. ఈ రెండున్నరేళ్ల పాలనలో చంద్రబాబు పాలన వల్ల ప్రజలకు జరిగిన నష్టాలను, కష్టాలను సమగ్రంగా చెప్పాలి. పోలీసు బలంతో, అడ్డదారుల్లో స్థానిక ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతారు. వాటిని ఎదుర్కొనేందుకు అన్నిరకాలుగా సిద్ధం కావాలి. ఎక్కడికక్కడ ప్రత్యామ్నాయాలు ఉంచుకోవాలి' అని సూచించారు. ఏపీలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం అవుతోంది. కూటమి-వైసీపీ రెండు వైపులా స్థానిక ఎన్నిక లను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఇప్పటికే కేడర్ కు ఈ ఎన్నికల పైన దిశా నిర్దేశం చేసి వ్యూహాలను అమలు చేస్తున్నాయి.కూటమిలో సీట్ల సర్దుబాటు పైన సమన్వయ కమిటీ సమావేశం జరుగుతోంది. ఇటు మాజీ సీఎం జగన్ స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు.. కూటమిని ఎదుర్కొనే వ్యూహాల పైన పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్లకు కీలక మార్గ నిర్దేశనం చేసారు. ఎవరికి సీట్లు ఇవ్వాలో స్పష్టత ఇచ్చారు. వారికి టాస్క్ ఫిక్స్ చేస్తూ.. కీలక సూచనలు అందించారు.స్థానిక ఎన్నికల పైన పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్లకు మాజీ సీఎం జగన్ కీలక దిశా నిర్దేశం చేసారు. ప్రత్యేకంగా వారితో సమావేశమైన జగన్.. స్థానిక ఎన్నికల్లో పార్టీ నుంచి బలమైన, మంచి అభ్యర్థుల ను వేగంగా గుర్తించాలని సూచించారు. పార్టీని ఒకతాటి పైకి తీసుకొచ్చి ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. స్థానిక నాయకత్వాన్ని పర్యవేక్షిస్తూ బలోపేతం చేయాలని నిర్దేశించారు. పోలీసుల బలంతో అడ్డదారుల్లో ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతారని.. వాటిని ఎదుర్కొనేందుకు అన్ని రకాలుగా సిద్ధం కావాలని సూచించారు. ప్రజా పోరాటాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ వ్యూహాల పై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం అభ్యర్థుల ఎంపిక కోసం తీసుకునే నిర్ణయాలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉపయోగ పడాలని సూచించారు. పార్టీలో అందరితో మాట్లాడి.. అందరి అభిప్రాయాలు తీసుకొని.. పలు దఫాలు చర్చించి అభ్యర్థుల జాబితాను తయారు చేయాలని స్పష్టం చేసారు.పార్టీని ఒకతాటి పైకి తీసుకొచ్చి ఎన్నికల్లో ముందుకు నడవాలని జగన్ నిర్దేశించారు. స్థానిక నాయకత్వాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బలోపేతం చేయాలని చెప్పారు. రెండున్నారేళ్ల చంద్రబాబు పాలనలో వైఫల్యాలను.. వెన్నుపోటును ప్రజలను వివరించాలని సూచించారు. పోలీసు బలంతో అడ్డదారుల్లో స్థానిక ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతారని..వాటిని ఎదుర్కొనేందుకు అన్ని రకాలుగా సిద్ధం కావాలని.. ఎక్కడికి అక్కడ ప్రత్యామ్నాయాలతో తయారు గా ఉండాలని జగన్ నిర్దేశించారు.

# కాంగ్రెస్ సర్కార్ కోల్ స్కామ్.. రేవంత్ పాలనలో అంధకారంలోకి తెలంగాణ

తెలంగాణలోని థర్మల్ పవర్‌స్టేషన్లలో నిజానిజాలను తేల్చడానికి ఈ బృందాలు వెళ్తాయని, కేంద్రాల్లో సామర్థ్యం ఉన్నా ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఎందుకు విద్యుత్తును ఉత్పత్తి చేయడం లేదో ఈ బృందాలు పరిశీలిస్తాయని తెలిపారు.ప్రపంచ పటాలు పరిశీలించండియాదాద్రి థర్మల్ పవర్‌స్టేషను లో 4,000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉన్నా, 400 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారని విమర్శించారు. 270 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్‌లో ఉత్పత్తి నిలిచిపోయిందని, నాణ్యత లేని బొగ్గు సరఫరా వల్ల రూ.2,900 కోట్ల ప్రజాధనం వృథా అయిందని దుయ్యబట్టారు. తెలంగాణ జెన్‌కో ద్వారా సింగరేణికి రూ.52 వేల కోట్లు బకాయి పడిందని అన్నారు.రాష్ట్రంలో విద్యుత్తు సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యం, విద్యుత్తు రంగంలో మిస్‌మేనేజ్‌మెంట్, సింగరేణి-జెన్‌కో మధ్య ఆర్థిక వ్యవహారాల్లో గందరగోళమే కారణమని విమర్శించారు. తెలంగాణభవన్‌లో బుధవారం ఎమ్మెల్సీలు ఎల్ రమణ, దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు వివేకానందగౌడ్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రులు తాటికొండ రాజయ్య, కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.'కాంగ్రెస్ ఎక్కడుంటే అక్కడ కరెంట్ ఉండదు.. కాంగ్రెస్ కావాల్నా? కరెంట్ కావాల్నా? అని బీఆర్ఎస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు స్పష్టంగా చెప్పింది. ఇప్పుడు ప్రత్యక్షంగా ప్రజల ముందు కనిపిస్తున్నది. కేసీఆర్ పాలనలో వెలుగులు విరజిమ్మిన తెలంగాణలో రేవంత్ రాజ్యంలో మళ్లీ అంధకారం నెలకొన్నద'ని కేటీఆర్ ఉద్ఘాటించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు కరెంటు అంటే ఒక విలాసవస్తువు కావచ్చు కానీ, తెలంగాణ ప్రజలకు మాత్రం ఓ జీవనరేఖ అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత విద్యుత్తు రంగానికి కేసీఆర్ అత్యంత ప్రాధాన్యమిచ్చారని, దేశంలో ఎక్కడాలేనివిధంగా విద్యుత్తురంగాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలో 7,778 మెగావాట్ల స్థాపిత విద్యుత్తు సామర్థ్యం ఉంటే, బీఆర్ఎస్ అధికారం నుంచి దిగిపోయేనాటికి 2023లో సుమారు 20,000 మెగావాట్లకు పెరిగిందని కేటీఆర్ తెలిపారు. విద్యుత్తు కోసం ఏకంగా రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టిన విషయాన్ని ప్రస్తావించారు. '400 కేవీ సబ్‌స్టేషన్లను 6 నుంచి 28కి, 220 కేవీ సబ్‌స్టేషన్లను 51 నుంచి 103కు పెంచినం. విస్తృతంగా థర్మల్ విద్యుత్తు ప్లాంట్లు పెట్టినం. సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి పెద్దపీట వేసినం.ప్రపంచ పటాలు పరిశీలించండిమొత్తంగా 19,472 మెగావాట్లకు పెంచినం. డిమాండ్‌కు మించి విద్యుత్తును ఉత్పత్తిచేసే స్థాయికి తీసుకెళ్లినం. దేశంలోనే 24 గంటల కరెంటు ఇచ్చిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్ది చరిత్ర సృష్టించినం' అని గణాంకాలు సహా వివరించారు.

# ఎల్‌నినో ప్రభావం నుంచి పంటలను కాపాడుకోవాలి

### వీడ్‌మ్యాట్, ఫామ్‌పాండ్లు, సూక్ష్మ సాగునీటి విధానాలను సద్వినియోగం చేసుకోవాలి

### అదనపు ఉద్యాన సంచాలకులు శ్రీనివాసులు







**ప్యాపిలి, సెప్టెంబర్ 24 (సీమ కిరణం న్యూస్) :** ఎల్‌నినో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు, వర్షపాతం లోపం, నీటి కొరత వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రైతులు పంటల రక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలని అదనపు ఉద్యాన సంచాలకులు ఎం.కె.వి. శ్రీనివాసులు సూచించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా టమాటా, సజ్జ తదితర పంటలను పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. పంటల ప్రస్తుత పరిస్థితి, సాగునీటి లభ్యత, చీడపీడలు, తెగుళ్ల ఉధృతి, వాతావరణ పరిస్థితుల ప్రభావంతో పంటల ఎదుగుదల, దిగుబడిపై పడుతున్న ప్రభావాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

**పండ్ల తోటల్లో వీడ్‌మ్యాట్‌తో ప్రయోజనాలు**

మామిడి, దానిమ్మ, బత్తాయి తదితర పండ్ల తోటల్లో వీడ్‌మ్యాట్ వినియోగం వల్ల కలుపు మొక్కల పెరుగుదలను అరికట్టడంతో పాటు నేలలో తేమను సంరక్షించుకోవచ్చని తెలిపారు. చెట్ల వేర్లకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుందని వివరించారు. వీడ్‌మ్యాట్ పరిచిన అనంతరం చుట్టూ మట్టిని వేసి గాలికి ఎగిరిపోకుండా చూడాలని, అవసరమైతే నాలుగు వైపులా ప్లాస్టిక్ మేకులతో బిగించాలని సూచించారు. వీడ్‌మ్యాట్ ఏర్పాటుకు ఉద్యాన శాఖ రాయితీలు అందిస్తోందని తెలిపారు. వంద, నూట పది జీఎస్‌ఎం బరువు కలిగిన వీడ్‌మ్యాట్‌కు 50 శాతం వరకు, నూట ఇరవై జీఎస్‌ఎం షీట్‌కు చదరపు మీటరుకు రూ.15 వరకు రాయితీ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో రైతుకు గరిష్టంగా 4,000 చదరపు మీటర్ల వరకు, రూ.50 వేల పరిమితితో రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. షీట్ మందాన్ని బట్టి మూడు నుంచి ఐదు సంవత్సరాల వరకు ఉపయోగించుకోవచ్చని వివరించారు.

**ఫామ్‌పాండ్లతో నీటి కొరతకు పరిష్కారం**

ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ఫామ్‌పాండ్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అధికారులు తెలిపారు. వర్షపు నీటిని ఫామ్‌పాండ్లలో నిల్వ చేసుకుని అవసరమైన సమయంలో రక్షక సాగునీటిగా వినియోగించడం ద్వారా పంటలను కాపాడుకోవచ్చని సూచించారు. 20ఐ20ఐ3 మీటర్ల ఫామ్‌పాండ్ నిర్మాణానికి మొత్తం వ్యయం రూ.1.80 లక్షలు కాగా, 50 శాతం రాయితీగా రూ.90 వేల వరకు ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.

**డ్రిప్, స్ప్రింక్లర్ వినియోగించాలి**

నీటి వృథాను అరికట్టి పంటలకు అవసరమైన మోతాదులో నీటిని అందించేందుకు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగునీటి విధానాలను రైతులు విస్తృతంగా వినియోగించాలని సూచించారు. నేలలో తేమను సమర్థవంతంగా కాపాడుకోవడంతో పాటు నీటి కొరత సమయంలో పంటలను రక్షించేందుకు ఇవి దోహదపడతాయని వివరించారు. పీఎండీఎస్ ద్వారా అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని, వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో పంటలకు రక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. వీడ్‌మ్యాట్, ఫామ్‌పాండ్లు, సూక్ష్మ సాగునీటి పద్ధతులు, నీటి సంరక్షణ వంటి వాతావరణ అనుకూల వ్యవసాయ విధానాలను రైతులు అవలంబించాలని శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి యు. నాగరాజు, పీడీ ఏపీఎంఐపీ కె. విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎం. సునీత, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ విక్టర్, ఉద్యానశాఖ అధికారి కళ్యాణి, వ్యవసాయ అధికారి ఎ. రాజేష్, మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత మండలంగా తీర్చిదిద్దుదాం

### ప్రత్యేక అధికారి పి.సోమ శివారెడ్డి

### షాపుల వద్ద డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలి

### వినియోగదారులు సొంత సంచులు తెచ్చుకునేలా అవగాహన కల్పించాలి




**ప్యాపిలి, సెప్టెంబర్ 24(సీమ కిరణం న్యూస్) :** ప్లాస్టిక్ వినియోగాన్ని దశలవారీగా తగ్గిస్తూ ప్యాపిలి మండలాన్ని ప్లాస్టిక్ రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల ప్రత్యేక అధికారి పి. సోమ శివారెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌ను ఒక్కరోజులో పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కాదని, ముందుగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగులు, కప్పులు తదితరాలను తగ్గిస్తూ దశలవారీగా ముందుకు సాగాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, సాధ్యమైన వాటిని పునర్వినియోగించడం, రీసైకిల్ చేయడం, అవసరం లేని ప్లాస్టిక్‌ను తిరస్కరించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రతి షాపు వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వ్యాపారులకు సూచించారు. టీ షాపులు, కిరాణా దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థల నిర్వాహకులు వినియోగదారులకు "మీ సొంత సంచి తీసుకురండి.. ప్లాస్టిక్ బ్యాగులు ఇవ్వం" అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని కోరారు. ప్లాస్టిక్ రహిత మండల సాధనకు అధికారులు, పంచాయతీ సిబ్బంది, వ్యాపారులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు ఖాజా పీర్, శరణ్య, ఎస్కే వలి, వెంకటేష్, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారిగా

### పి.సోమ శివారెడ్డి బాధ్యతలు



**ప్యాపిలి, సెప్టెంబర్ 24 (సీమ కిరణం న్యూస్):** ప్యాపిలి మండల పరిషత్ అధ్యక్షురాలు, ఎంపీపీ పదవీకాలం ముగియడంతో మండల పరిషత్ పరిపాలనలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయం నుంచి పి.సోమ శివారెడ్డి ప్యాపిలి మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. మండల పరిషత్ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పరిపాలనా వ్యవహారాలు సజావుగా కొనసాగించేలా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. మండల పరిషత్‌కు సంబంధించిన పెండింగ్ పనులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రత్యేక అధికారి బాధ్యతలు స్వీకరించిన సోమ శివారెడ్డికి టీడీపీ నాయకులు ఖాజా పీర్, శరణ్య, కిష్టయ్య,పలువురు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# నిజాయితీని నిరూపించుకున్న ఆటో డ్రైవర్



**డోన్ టౌన్, సెప్టెంబర్ 24,(సీమ కిరణం న్యూస్):** ప్యాపిలి మఃడలం, ఊటకొండ గ్రామానికి చెందిన తెలుగు లీలవతి భర్త చిరంజీవి అనే ఆమే కొచ్చేర్వు గ్రామనికి చెందిన ఆటో లో డోన్ కు వచ్చి ( AP21 TW 0618 ) ఆటో లో తన బ్యాగ్ ను మరచిపోయింది. అందులో డబ్బులు రూ -8500/- మరియు ఒక మొబైల్ ఇతర విలువైన వస్తువుల ఉన్నాయి. కొచ్చెర్వు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్స్ సాంబ మరియు శ్రీనివాసులు ఆ బ్యాగ్ ను డోన్ టౌన్ పోలీస్ స్టేషన్లో అప్పగించారు. డోన్ పట్టణ పోలీస్ స్టేషన్ సి ఐ ఇంతియాజ్ అదేశాలు మెరుకు తెలుగు లీలవతి ని పిలిపించి తన బ్యాగ్ ను మరియు విలువైన వస్తువలను అప్పగించడం జరిగింది.

## వెల్దుర్తి ఎంపీపీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన డి. సురేష్





**వెల్దుర్తి, సెప్టెంబర్ 24 (సీమకిరణం న్యూస్):** వెల్దుర్తి మండల పరిషత్ (ఎంపీపీ) నూతన ప్రత్యేక అధికారిగా కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి. సురేష్ గురువారం ఉదయం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పరిపాలనా వ్యవహారాలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారి డి. సురేష్‌కు వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది, మరియు పలువురు స్థానికులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి




**వెల్దుర్తి, సెప్టెంబర్ 24, (సీమకిరణం న్యూస్):** అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ఐసీడీఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంగన్వాడీ కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులకు అమలు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మెర్జ్ చేసిన మినీ సెంటర్లలో పనిచేస్తున్న వర్కర్లకు మెయిన్ సెంటర్ వర్కర్లతో సమానంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే హెల్పర్ల ప్రమోషన్లకు విధించిన ఐదేళ్ల సీనియారిటీ నిబంధనను రద్దు చేసి, ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. వినతిపత్రంపై స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి, అంగన్వాడీల వేతనాల పెంపు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. సుబ్బరావమ్మ, జె. లలితమ్మ, కె. ప్రేమ, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న డాక్టర్. శంకర్ శర్మ









**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 24, (సీమకిరణం న్యూస్):** దేశప్రగతి ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని కర్నూలు కు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ డాక్టర్. శంకర్ శర్మ అన్నారు. కర్నూలు నగరం బుధవార పేటలోని మున్సిపల్ కార్పోరేషన్ ప్రైమరీ స్కూల్ ఆవరణలో ఉన్న భవిత స్కూల్ లో మానసిక దివ్యాంగులకు డాక్టర్. శంకర్ శర్మ పుస్తకాలు, ప్యాడ్స్, వారికి ఉపయోగపడే కిట్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ మానసికంగా వైకల్యం ఉన్న విద్యార్థులకు చదువు చెప్పడం చాలా కష్టమని ఇలాంటి వారికి విద్యబుద్ధులు చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. సామాజిక సేవలో భాగంగా విద్యార్థులకు తనవంతు సహాయం చేశానన్నారు. ఇలాంటి వారికి సహాయం చేయడం దైవసేవ చేయడంతో సమానం అన్నారు. దివ్యాంగులకు తనవంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మధవిలత, స్పెషల్ టీచర్స్ బాబిలత, ప్రసన్న కుమారి పాల్గొన్నారు.

# కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి

### వెల్దుర్తి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ డిమాండ్




**వెల్దుర్తి, సెప్టెంబర్ 24, (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా, వెల్దుర్తి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు డిమాండ్ చేశారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడంతో పాటు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం అందించాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు మేరకు గురువారం వెల్దుర్తి పట్టణంలోని సచివాలయం--1 ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నక్కి లెనిన్ బాబు మాట్లాడుతూ, కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. పశువులకు ఉచితంగా పశుగ్రాసం పంపిణీ చేయాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి కుటుంబానికి 15 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి టి.కృష్ణ మాట్లాడుతూ, వలసలను నివారించేందుకు జాతీయ ఉపాధి హామీ పనులను తక్షణమే ప్రారంభించి, కూలీలకు రోజుకు రూ.700 వేతనం చెల్లించాలని కోరారు. కరువు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల ఫీజులను ప్రభుత్వం ఉచితంగా భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు, సీనియర్ నాయకులు డి.రాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు అనీలు, ఏఐటీయూసీ చిన్న ఆటో యూనియన్ నాయకులు మధురాజు, బాలరాజు యాదవ్, సీపీఐ ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గ్యార్వి జండా ఉత్సవం







**నెల్లూరు, ఆత్మకూరు, ఏఎస్ పేట, సెప్టెంబర్ 24, (సీమకిరణం న్యూస్) :** ఏఎస్ పేట మండల కేంద్రం (రహమతాబాద్) లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ రహమతుల్లా నాయబ్ రసూల్ స్వాములవారి దర్గాలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్,అధికారుల ఆదేశాల మేరకు దర్గా ఈవో షేక్ మొహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఇరాక్ దేశం బాగ్దాద్ లో వెలసి ఉన్న మహబూబ్ సుభాని, మాషుకె రబ్బాని, ఖందిలె నురని, హజరత్ సయ్యద్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని "గౌసే ఆజం" స్వాములవారి గంధ మహోత్సవాన్ని పురస్కరించుకొని జండా ఉత్సవాన్ని దర్గా వక్ఫ్ బోర్డు కార్యాలయం నుండి భక్తిశ్రద్ధలతో ఫకీర్ల జరబులతో, ఖసీదాఖానీ పాడుతూ బాణాసంచా కాలుస్తూ దర్గా రోడ్డు గుండా నగరఖాన వద్ద గల జెండా కట్టపై జెండాను అమర్చి ప్రత్యేక ఫాతిహాలు చేసి దువా చదివి భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ జెండా ఉత్సవ కార్యక్రమంలో దర్గా సిబ్బందితోపాటు స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

# డోన్ లో హోంగార్డులతో అడిషనల్ ఎస్పీ సమావేశం





**డోన్ టౌన్, సెప్టెంబర్ 24,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో హోంగార్డులతో అడిషనల్ ఎస్పీ చిన్ని కృష్ణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హోంగార్డులకు సంబంధించిన సమస్యలు, వారి ఆరోగ్య పరిస్థితులు, విధుల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై ఆయన చర్చించారు. ఇటీవల జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించడంలో హోంగార్డులు అందించిన సేవలను అభినందించారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన హోంగార్డులకు జిల్లా ఎస్పీ సునీల్ శరన్ కృతజ్ఞతలు తెలిపారని చిన్ని కృష్ణ పేర్కొన్నారు.అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని హోంగార్డులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎన్నికల సమయంలో విధులు నిర్వహిస్తూ నిబంధనలు, పోలీసు శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.హోంగార్డులకు ప్రమాద బీమా సౌకర్యం కింద రూ.2 లక్షల పరిహారం అందించే విధానం రానున్న నెల నుంచి అమల్లోకి వస్తుందని అడిషనల్ ఎస్పీ చిన్ని కృష్ణ తెలిపారు. ప్రమాదవశాత్తు హోంగార్డు మృతి చెందితే వారి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. హోంగార్డులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.



# సామాన్యులకు కేంద్రం గుడ్ న్యూస్.. భారీగా తగ్గనున్న వంటనూనె ధరలు.. పండక్కి ముందు పెద్ద ఊరట..




పండుగల సీజన్‌కు ముందు సామాన్యుడికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. వంట నూనెలపై దిగుమతి సుంకాలను భారీగా తగ్గించింది. సెప్టెంబర్ 24 నుంచే ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. దీని వల్ల హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లలో వంట నూనెల ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్యుడి బ్రతుకు బండి భారంగా నడుస్తున్న తరుణంలో.. కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. రాబోయే దసరా, దీపావళి వంటి ప్రధాన పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెరిగిన ధరల భారం నుంచి ప్రజలకు ఊరట కల్పించే లక్ష్యంతో వంట నూనెలపై దిగుమతి సుంకాలను భారీగా తగ్గిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దేశీయ మార్కెట్లో పెరుగుతున్న వంటనూనెల ధరలను అదుపులోకి తీసుకురావడమే ఈ చర్య వెనుక ప్రధాన లక్ష్యంగా చెప్పవచ్చు. ఇందుకు సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సన్‌ఫ్లవర్, సోయాబీన్, పామాయిల్ వంటి ముడి, రిఫైన్డ్ రకాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని తగ్గించారు. ఈ సవరించిన నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రకటించింది. వినియోగదారులు ఎక్కువగా ఉపయోగించే సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై ప్రభుత్వం అత్యంత భారీగా సుంకాన్ని తగ్గించింది. క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ పై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని 10 శాతం నుంచి పూర్తిగా సున్నాకు తగ్గించారు. అంటే ఇకపై దీనిపై ఎటువంటి ప్రాథమిక పన్ను ఉండదని చెప్పవచ్చు. రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ నూనెపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 32.5 శాతం నుంచి 22.5 శాతానికి తగ్గించారచు. అంటే 10 శాతం మేర తగ్గించారని చెప్పవచ్చు. అదే విధంగా ఇతర ముఖ్యమైన నూనెలపై కూడా పన్నుల కోత విధించారు. ముడి సోయాబీన్, పామాయిల్‌పై ఉన్న 10 శాతం సుంకాన్ని 5 శాతానికి తగ్గించారు. రిఫైన్డ్ సోయాబీన్, పామాయిల్‌పై ఉన్న 32.5 శాతం పన్నును 27.5 శాతానికి తగ్గించింది. అంతర్జాతీయ మార్కెట్లలో పరిస్థితులు, దేశీయ అవసరాలను బేరీజు వేసుకొని ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల వల్ల నూనెల దిగుమతి వ్యయం గణనీయంగా తగ్గుతుంది. దిగుమతి సుంకాలు తగ్గటం వల్ల మార్కెట్లో వంట నూనెల లభ్యత పెరిగి ధరలు తగ్గే అవకాశం ఉంది. నిత్యం పెరిగే ధరలతో సతమతమవుతున్న పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు ఈ నిర్ణయం ఆర్థికంగా కొంత వెసులుబాటును కలిగిస్తుంది. కుటుంబ బడ్జెట్‌లో నూనె ఖర్చు తగ్గడం వల్ల సామాన్యుడికి ఇది నిజంగా శుభవార్తగా చెప్పవచ్చు. త్వరలో దసరా, దీపావళి లాంటి పండుగులు వస్తున్నాయి. ఈ రెండు అత్యంత ముఖ్యమైన పండగలుగా చెప్పవచ్చు. ఇప్పటికే ఉల్లిపాయలు, షుగర్, నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో సామాన్యులపై భారం పడుతోంది. ఈ క్రమంలో కేంద్రం తీసుకున్న నిర్ణయంతో వంట నూనె ధరలు దిగి రానున్నాయి. ఇటీవల యుద్ధ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం వల్ల వంటనూనె ధరలు పెరిగాయి. ఇప్పుడు కేంద్ర నిర్ణయంతో కాస్త ఊరట కలిగింది.

## పేటీఎంలో భారీ లేఆఫ్స్, 6300 మంది ఉద్యోగులను ఇంటికి సాగనంపుతున్న 97 కమ్యూనికేషన్, ఆర్థిక మాంద్య భయాలే కారణం

పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపుల ద్వారా గణనీయమైన వ్యయ సామర్థ్యాలను సాధించాలనే కంపెనీ ప్రణాళికలపై సూచన చేశారు.నాల్గవ త్రైమాసికంలో కంపెనీ నికర నష్టం రూ. 550 కోట్లకు ప్రతిస్పందనగా ఈ వ్యూహాత్మక చర్య తీసుకోబడింది. తొలగింపుల యొక్క ప్రత్యేకతలు, ప్రభావితం చేయబడిన ఉద్యోగుల సంఖ్య, సమయంతో సహా, బహిర్గతం చేయనప్పటికీ, కంపెనీ యొక్క భవిష్యత్తు ప్రణాళికలు ఖర్చును ఆదా చేయడానికి, కోర్-బిజినెస్‌పై దృష్టి పెట్టడానికి దాని దృఢత్వాన్ని ప్రదర్శిస్తాయి.బిజినెస్ స్టాండర్డ్ నివేదిక ప్రకారం , -మాతృ సంస్థ %ూఅవ%97 కమ్యూనికేషన్ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 15-20 మందిని తొలగిస్తుంది. తొలగింపులు మొత్తం శ్రామిక శక్తి నుండి 5,000 నుండి 6,300 మంది ఉద్యోగులను తగ్గించగలవని నివేదిక పేర్కొంది. 23 సమయంలో కంపెనీకి దాదాపు 32,798 మంది సగటు ఉద్యోగులు పేరోల్‌లో ఉన్నారని పేర్కొంది. వీరిలో 29,503 మంది చురుకుగా నిమగ్నమై ఉన్నారు. ఈ ఉద్యోగుల సగటు జీతాలు రూ.7,87,000గా నమోదైందని నివేదిక మరింత హైలైట్ చేసింది.ఎయిర్ ఇండియా కొత్త సీఎఫ్ఓగా సంజయ్ శర్మ, అధికారికంగా ప్రకటించిన టాటా సన్స్, వచ్చే నెలలో రిటైర్మెంట్ అవుతున్న వినోద్ హేజ్మాదీ24లో ఉద్యోగుల వ్యయం రూ. 10,60,000కు పెరిగిందని, వ్యయం ఏడాది ప్రాతిపదికన 34% పెరిగి రూ.3,124 కోట్లకు చేరుకుందని నివేదిక పేర్కొంది. పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపులను అమలు చేయడం ద్వారా ఏటా రూ.400-500 కోట్లను ఆదా చేసేందుకు కంపెనీ ప్రణాళికను ప్రకటించారు. టెక్నాలజీ, మర్చంట్ సేల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాలలో పెట్టుబడులు పెట్టడం వల్ల ఇటీవలి సంవత్సరాలలో ఉద్యోగుల ఖర్చులు పెరిగాయని తెలిపింది. ఈ నేపథ్యంలో %ఖుఓఎ% భవిష్యత్తులో ఉద్యోగుల తొలగింపులను ప్రకటించి, నిర్ణయం వల్ల ప్రభావితమయ్యే ఉద్యోగుల సంఖ్యను తెలియజేస్తుందని భావిస్తున్నారు.

# 23 వేల స్థాయికి నిఫ్టీ




ముంబై, మే 24: రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న స్టాక్ మార్కెట్లకు బ్రేక్ పడింది. ఎఫ్ఎంసీజీ, ఐటీ, హెల్త్‌కేర్ రంగ సూచీల్లో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలు చివర్లో నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవడం సెంటిమెంట్‌ను నీరుగార్చింది. చమురు ధరలు నిలకడగా ఉండటంతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు కుమ్మరించడంతో భారీ నష్టాలను నియంత్రించగలిగాయి.ఇంట్రాడేలో 200 పాయింట్లకు పైగా ర్యాలీ జరిపిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 7.65 పాయింట్లు కోల్పోయి 75,410.39 వద్ద ముగిసింది. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ తొలిసారిగా 23 వేల పాయింట్లను అధిగమించింది. ఒక దశలో 58.75 పాయింట్లు అందుకొని 23,026.40 రికార్డు స్థాయికి చేరుకున్న సూచీ చివరకు స్వల్పంగా 10.55 పాయింట్లు నష్టపోయి 22,957.10 వద్ద ముగిసింది.ఈవారంలో బీఎస్ఈ సెన్సెక్స్ 1,404.45 పాయింట్లు లేదా 1.89 శాతం, ఎన్ఎస్ఈ నిఫ్టీ 455.10 పాయింట్లు లేదా 2 శాతం బలపడ్డాయి.దీంతో బీఎస్ఈలో లిస్టయిన కంపెనీల విలువ రూ.4,19,99,274.85 కోట్లు(5.05 ట్రిలియన్ డాలర్లు), ఎన్ఎస్ఈలో లిస్టయిన సంస్థల విలువ రూ.416 లక్షల కోట్లు(5.01 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది.టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ షేర్లు నష్టపోయాయి.మరోవైపు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, లార్సెన్ అండ్ టుబ్రో, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లకు మద్దతు లభించింది.అదానీ పోర్ట్స్ ఇన్‌విప్రో అవుట్‌గౌతమ్ అదానీ గ్రూపునకు చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకానమిక్ జోన్(ఏపీసెజ్)..బీఎస్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్‌లోకి అడుగుపెట్టబోతున్నది. వచ్చే నెల 24 నుంచి దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన విప్రో స్థానాన్ని ఏపీసెజ్ భర్తీచేయనున్నది. అలాగే టాటా గ్రూపునకు చెందిన ట్రెంట్ లిమిటెడ్ సెన్సెక్స్ 50లోకి ప్రవేశించింది. ఈ ఇండెక్స్ నుంచి దివీస్ ల్యాబ్ వైదొలిగింది.

# సింగపూర్‌లో మళ్లీ కొవిడ్ వేవ్.. వారంలోనే 26వేల మందికి వైరస్!



సింగపూర్‌లో కొవిడ్-19 కొత్త వేవ్ కోరలు చాచింది. వారం రోజుల్లోనే 26 వేల మంది వైరస్ బారిన పడ్డారు. ఈ నెల 5 నుంచి 11వ తేదీ మధ్య 25,900 కొత్త కేసులు నమోదైనట్టు వైద్యారోగ్యమంత్రి కుంగ్ తెలిపారు. ప్రజలు మళ్లీ మాస్కులు ధరించాలని, కేపీ.2 వేరియంట్ వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దవాఖానలు పడకల సామర్థ్యాన్ని మెరు

## సాఫ్ట్‌వేర్‌లో ఏఐ నిపుణులకు ఫుల్ డిమాండ్..



రోజురోజుకు టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వేగంగా పెరుగుతున్నది. దీంతో సాఫ్ట్ వేర్ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు కూడా ఈ టెక్నాలజీని నేర్చుకోవాల్సిన పరిస్థితి వస్తోంది.గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా వంటి గ్లోబల్ టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీలు సైతం కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యం గల ఇంజినీర్లను తీసుకోవడానికే ఆసక్తి చూపుతున్నాయి. ఈ టెక్నాలజీలో ప్రావీణ్యం గల వారికి అధిక వేతనాలు చెల్లిస్తున్నాయి. సాధారణ ఇంజినీర్ల కంటే ఏఐ నిపుణులకు 50 శాతం అధిక వేతనం చెల్లిస్తున్నాయని ఐటీ ఉద్యోగుల వేతనాలను ఎప్పటికప్పుడు విశ్లేషించే ప్లాట్ ఫామ్ 'లెవెల్స్.ఎఫ్‌వైఐ' తాజాగా విడుదల చేసిన నివేదికలో తేలింది.గత నెలాఖరు నాటికి అమెరికాలో ఏఐ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల వేతనం సరాసరి మూడు లక్షల డాలర్లు. అంటే మన కరెన్సీలో రూ.2,49,31,650 అన్న మాట. సాధారణ ఇంజినీర్లతో పోలిస్తే ఏఐ ఇంజినీర్లు లక్ష డాలర్ల అధిక వేతనం అందుకుంటున్నారని ఈ నివేదిక వెల్లడించింది. రెండేండ్ల క్రితం అంటే 2022లో ఏఐ నిపుణులు, సాధారణ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల మధ్య వేతనంలో వ్యత్యాసం 30 శాతం ఉంటే, ఇప్పుడది 50 శాతానికి చేరుకున్నది.గుపరుచుకోవాలన్నారు.వచ్చే రెండు నుంచి నాలుగు వారాల్లో కొవిడ్ కేసులు గరిష్ఠస్థాయిలో పెరుగుతాయని, జూన్ మధ్య వరకు కేసులు అత్యధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏప్రిల్ చివరివారంలో 13,700 కేసులు నమోదైనట్టు వివరించారు.

## ఉక్రెయిన్ సరిహద్దులపై విరుచుకుపడుతున్న రష్యా



ఉక్రెయిన్ ఈశాన్యంలో ఉన్న ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. శుక్రవారం జరిగిన దాడుల్లో రైలు పట్టాలు, రైల్వే ఆస్తులు దెబ్బతిన్నాయి.దీంతో ఆ ప్రాంతంలోని చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రష్యా దాడుల్లో భవనాలు కూడా దెబ్బతిన్నట్లు చెప్పారు. ఈ నెల 10 నుంచి ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా విరుచుకుపడుతోంది. నాటి నుంచి 11 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.వచ్చే 60 రోజుల్లో అనాథలు, ఒంటరి పిల్లలను తప్పనిసరిగా అక్కడి నుంచి తరలించాలని ప్రాంతీయ గవర్నర్ ఒలెహ్ సినేహుబో వివరించారు. ఇదే సమయంలో ఉక్రెయిన్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రష్యా దళాలు దాడులు చేస్తున్నాయి. ఇవన్నీ ఒక వ్యూహం ప్రకారం సమన్వయంతో సాగుతున్నట్లు విశ్లేషిస్తున్నారు. రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంతో కుదేలైన ఉక్రెయిన్‌కు ఇది శరాఘాతంగా మారింది.ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న ఉక్రెయిన్ సైన్యానికి తాజాగా రైల్వే నెట్‌వర్క్ ధ్వంసంతో మరిన్ని కష్టాలు వచ్చిపడ్డాయి. రష్యా దాడులను ఎదుర్కోవడానికి అవసరమైన గగనతల రక్షణ వ్యవస్థలు పశ్చిమ దేశాల నుంచి అందకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. రష్యా భూభాగాన్ని లక్ష్యంగా చేసుకోగల దీర్ఘశ్రేణి అస్త్రాలను ఇవ్వడానికి ఆ దేశాలు ఇష్టపడటంలేదు. దీంతో ఉక్రెయిన్ సరిహద్దులపై పుతిన్ సేన విరుచుకుపడుతోంది. ఈ ఆయుధాల లోటే ఖర్కీవ్‌పై దాడులకు కారణమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. గురువారం రష్యా క్షిపణి ఒకటి ఒక ప్రింటింగ్ కంపెనీపై పడిందని, ఫలితంగా 50వేల పుస్తకాలు దగ్ధమయ్యాయని ఆయన చెప్పారు.

# జీసీసీ బాస్‌లకు గిరాకీ

**రూ.6 కోట్ల జీతమైనా ఇస్తాం**

**ముందుకొస్తున్న బహుళజాతి సంస్థలు**

**దేశంలో ఏఐ, ఎంఎల్, ఇతరత్రా టెక్నాలజీల్లో ప్రావీణ్యానికి పెద్దపీట**



విదేశాల్లోని భారతీయ అనుభవజ్ఞులనూ రప్పించేందుకు ముమ్మర ప్రయత్నాలు దేశంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) అధిపతులకు గిరాకీ భలేగా నడుస్తున్నది. ప్రధాన బహుళజాతి సంస్థలు.. తమ జీసీసీ సెంటర్లలో బాస్‌లుగా పనిచేసేవారికి భారీ ఎత్తున జీతాలిచ్చేందుకు సై అంటున్నాయి మరి. ఏటా ఏకంగా రూ.3 కోట్ల నుంచి 6 కోట్లదాకైనా ఇచ్చేందుకు వెనుకాడటం లేదిప్పుడు. పరిశ్రమ వర్గాల వివరాల ప్రకారం జీసీసీల్లో అత్యున్నత స్థాయిల్లో పనిచేసేందుకు అనుభవమున్నవారు కరువయ్యారు. ఇక భారత్‌లో జీసీసీ కార్యకలాపాలకున్న డిమాండ్ ఏ స్థాయిలో ఉన్నదో తెలిసిందే. దీంతో టాప్ ప్లేస్‌కు ఎంతైనా వెచ్చించేందుకు యాజమాన్యాలు సిద్ధపడుతున్నాయి.గత రెండేండ్లుగా..గత రెండేండ్ల నుంచి దేశంలో చాలావరకు జీసీసీలు వ్యూహాత్మకంగా విస్తరణ బాట పడుతున్నాయి. అయితే సరైన నాయకత్వ లోపం వీటికి ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. ప్రస్తుత పోటీ మార్కెట్‌లో ఈ పరిణామం.. మొదటికే మోసం తెస్తుందేమోనన్న భయంతో టాలెంట్‌ను ఒడిసి పట్టుకునేందుకు జీతాలను క్రమేణా పెంచుతూపోతున్నాయి. చివరకు కొన్ని జీసీసీల్లో ఎండీలకు ఏటా రూ.8 కోట్లపైనే ఇస్తుండటం గమనార్హం. ఈ మేరకు ఉద్యోగుల అన్వేషణ సంస్థ ఫెనో చెప్తున్నది. కొన్ని సంస్థలైతే ఈ రంగంలో సీనియర్లకు పూర్తి స్వేచ్ఛనూ ఇస్తున్నాయన్నది. వారికి సకల సౌకర్యాలు కల్పిస్తూ నాయకత్వ లోపాలను అధిగమిస్తున్నాయని అంటున్నది. నాలుగేండ్ల క్రితం ప్రముఖ జీసీసీల్లో ఏటా రూ.4 కోట్ల వేతనం తీసుకున్న ఉద్యోగులు.. ఇప్పుడు రూ.8 కోట్ల వేతనం తీసుకుంటున్నారని, బ్యాంకింగ్, ఆర్థిక రంగాలతో ముడిపడి ఉన్న జీసీసీల్లో ఉద్యోగులు 20వేలకుపైగానే ఉన్నారని, వీటి యాజమాన్యాలు తమ జీసీసీ బాస్‌లకు రూ.8 కోట్లకుపైగా వార్షిక వేతనం ఇస్తున్నాయని ఇండస్ట్రీ వర్గాలూ పేర్కొంటున్నాయి.దేశంలోని భారీ జీసీసీల్లో 16-18 శాతం యాజమాన్యాలు తమ జీసీసీ అధిపతులకు ఏటా రూ.3 నుంచి 6 కోట్ల జీతాన్నైనా ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. రెండేండ్ల కిందటిదాకా ఇందులో 10 శాతం కన్నా తక్కువే వేతనాలుగా వచ్చేవి.గత 3-4 ఏండ్లలో కొన్ని ప్రధాన జీసీసీల్లో వేతన ప్యాకేజీలైతే రెట్టింపై రూ.8.5 కోట్లకు పెరిగాయి.కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), ఇతరత్రా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల్లో నైపుణ్యం ఉన్నవారిని వరిస్తున్న అధిక వేతనాలు.ప్రతిభావంతులు, నైపు ణ్యం కలిగిన అనుభవజ్ఞుల కొరత దృష్ట్యా విదేశాల్లో ఉన్న భారతీయులకూ దేశంలో పెరుగుతున్న ఆఫర్లుదేశంలోని జీసీసీల్లో 16 లక్షల మంది ఉద్యోగులుంటే.. దాదాపు 75 కంపెనీల్లోనే 11 లక్షల మంది పనిచేస్తున్నారు.వచ్చే రెండేండ్లకుపైగా కాలంలో దేశంలోని దాదాపు 1,800 జీసీసీలు సుమారు 5వేల ఉన్నతస్థాయి ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.అమెజాన్, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అగ్రశ్రేణి సంస్థలు ఏఐలో నైపుణ్యం ఉన్నవారికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయి.ప్రతిభ కలిగిన ఉద్యోగుల వేతనాల పెంపుపైనే దృష్టి సారిస్తున్న ప్రధాన జీసీసీలు.అమెరికా, ఐరోపా దేశాల్లో పనిచేస్తున్న భారతీయ నిపుణులను అధిక వేతనం ఇచ్చిమరీ స్వదేశానికి తీసుకొస్తున్న జీసీసీ యాజమాన్యాలు.ఏఐ, ఎంఎల్ విభాగాల్లో మారుతున్న టెక్నాలజీ నైపుణ్యాలకు అనుగుణంగా ప్రతిభావంతులు, అనుభవజ్ఞుల అవసరం ఉంటున్నది. వారిని ఎలాగైనా అందిపుచ్చుకోవడమే ఇప్పుడు దేశీయ జీసీసీల అత్యంత ప్రాధాన్యతాంశం. అందుకే పెద్ద మొత్తాల్లో జీతాలనిచ్చేందుకూ వెనుకాడటం లేదు. చివరకు విదేశాల్లో ఉన్న భారతీయ నిపుణులనూ ఇక్కడకు రప్పిస్తున్నాయి.మీనాక్షి థాకర్, ట్రాన్సెర్చ్ ఇండియా భాగస్వామిభారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లలో సీనియర్ ఉద్యోగుల జీతాలు పెరుగుతున్నాయి. జీసీసీల విస్తరణ దృష్ట్యా నైపుణ్యం కలిగినవారికి డిమాండ్ ఏర్పడింది. కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ వంటి అంశాల్లో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితులను అధిగమించేందుకు అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల అన్వేషణ ఇప్పుడు పెద్ద ఎత్తున జరుగుతున్నది.

## జీవిత కాలం పెన్షన్ కోసం ఎల్ఐసీ 'సరళ్ పెన్షన్'.. ఇవీ డిటైల్స్..!

భారతీయ జీవన బీమా నిగమ
LIFE INSURANCE CORPORATION OF INDIA

ఇప్పుడు రోజురోజుకు పెరిగిపోతున్న ఖర్చులు.. కుటుంబ అవసరాలు ప్రతి ఒక్కరినీ ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రత్యేకించి రిటైర్మెంట్ దగ్గర్లో ఉన్న వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంటుంది. ఒకేసారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వచ్చినా.. తర్వాత ప్రతి నెలా కుటుంబ ఖర్చులు ఎలా అన్న విషయమై మదన పడుతున్నారు. ఇటువంటి వారిని ఇన్వెస్ట్‌మెంట్ వైపు ప్రోత్సహించి నెలవారీగా ఆదాయం అందించే పలు పథకాలు పాపులర్ అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ రంగ బీమా సంస్థ.. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ).. కొత్త పెన్షన్ స్కీం 'సరళ్ పెన్షన్' తీసుకొచ్చింది. పాలసీదారుడు ఒకేసారి ఎక్కువ మొత్తం ప్రీమియం చెల్లింపుతో పెన్షన్ పొందొచ్చు. ఈ పాలసీలో రెండు ఆప్షన్లు ఉన్నాయి.ఎల్ఐసీ సరళ్ పెన్షన్ కింద పాలసీదారుడు జీవితాంతం పెన్షన్ పొందడం ఒక ఆప్షన్ అయితే, పాలసీదారు మరణించిన తర్వాత 100 శాతం రిటర్న్‌తో ఉమ్మడి జీవిత వార్షికాదాయం పొందే ఆప్షన్. తొలి ఆప్షన్ ప్రకారం పాలసీదారు జీవించి ఉన్నంత వరకూ యాన్యుటీ చెల్లింపులు వాయిదాల వారీగా చెల్లిస్తారు. వ్యక్తి మరణిస్తే యాన్యుటీ చెల్లింపులు నిలిచిపోయి.. నామినీకి 100 శాతం మొత్తం చెల్లిస్తుంది ఎల్ఐసీ. రెండో ఆప్షన్ ప్రకారం పాలసీదారు, ఆ వ్యక్తి జీవిత భాగస్వామి జీవించి ఉన్నంత కాలం యాన్యుటీ బ్యాలెన్స్ చెల్లిస్తారు. జాయింట్ లైఫ్ యాన్యుటీ మాత్రం జీవిత భాగస్వామితో మాత్రమే తీసుకోవాలి.ఇక ఎల్ఐసీ సరళ్ పెన్షన్ పాలసీ కొనుగోలుకు40 ఏండ్లు కనీస వయస్సు, 80 ఏండ్లు గరిష్ట వయస్సుగా నిర్ణయించింది. ఈ బీమా పథకం కింద చెల్లించే యాన్యుటీని నెలవారీ, త్రైమాసికం, వార్షిక ప్రాతిపదికన చెల్లించేలా ఆప్షన్ ఎంచుకోవచ్చు. పాలసీ ప్రారంభ సమయంలోనే ఎల్ఐసీ తన పాలసీ డాక్యుమెంట్‌తోపాటు యాన్యుటీ రేట్ల హామీ ఇస్తుంది. తదనుగుణంగా పాలసీదారుకు జీవిత కాలం అంతా యాన్యుటీ వాయిదాలు చెల్లిస్తుంది. ఉదాహరణకు 60 ఏండ్ల వయస్సు గల వ్యక్తి రూ.10 లక్షల పెట్టుబడితో వార్షిక యాన్యుటీ ఆప్షన్ ఎంచుకుంటే ఏటా రూ.58,950 యాన్యుటీ వస్తుంది. ఈ స్కీం పూర్తి వివరాలను ఎల్ఐసీ అధికారిక వెబ్ సైట్ ద్వారా గానీ, స్థానిక ఎల్ఐసీ ఆఫీస్ ద్వారా గానీ పొందొచ్చు.

## జనరేటివ్ ఐటీ ఎఫెక్ట్ తో లేఆఫ్స్ ఇన్ఫీ సీఈఓ ఏమన్నారంటే




టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం రోజురోజుకు పెరుగుతున్న వేళ ప్రముఖ సాఫ్ట్ వేర్ దిగ్గజం ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్ కీలక వ్యాఖ్యలు చేశారు.జనరేటివ్ ఏఐ వల్ల తమ సంస్థలో ఉద్యోగాలు తగ్గించబోమని ఓ ఆంగ్ల టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తేల్చి చెప్పారు. ఆర్థిక మాంద్యానికి తోడు జనరేటివ్ ఏఐ ప్రభావంతో టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీల్లో లేఆఫ్స్ భయంతో ఐటీ రంగ ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది.తమ వంటి పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలకు జనరేటివ్ ఏఐ వంటి టెక్నాలజీ కలిసి వస్తుందని సలీల్ పరేఖ్ చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరిస్తున్న నేపథ్యంలో ఉద్యోగులను తొలగిస్తున్నారా? అన్న ప్రశ్నపై ఆయన స్పందిస్తూ.. తాము అలా చేయడం లేదన్నారు. సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీలో ఇతర కంపెనీలు ఆ పని చేస్తున్నాయని, ఆ విధానం సరి కాదని తాము స్పష్టంగా చెప్పాం అని అన్నారు.

# ఎన్నికల్లో వేసే సిరా గుర్తు ఎందుకు అంత తొందరగా పోదు అసలు బ్లూ ఇంక్ వెనుక ఉన్న హిస్టరీ ఏంటి?



ఎన్నికలు అంటే గుర్తొచ్చేది సిరా గుర్తు! చూపుడు వేలిపై వేసే ఈ సిరా గుర్తు మనం ఓటు వేశామో లేదో చెబుతుంది.. అలాగే దొంగ ఓట్లు పడకుండా అడ్డుకుంటుంది. చేతి వేలిపై వేసిన బ్లూ ఇంక్ తొందరగా చెరిగిపోదు కాబట్టి ఎన్నికల అధికారులు దశాబ్దాలుగా దీన్ని ఓటింగ్‌లో వినియోగిస్తున్నారు. మరి ఇంత ప్రత్యేకమైన ఇంక్ ఎవరికైనా అందుబాటులో ఉంటుందా? దీని మరక అంత తొందరగా పోదు? దీన్ని ఎవరు తయారు చేస్తారు? అసలు ఈ చెరిగిపోని సిరా వెనుక ఉన్న కథ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### ఈ బ్లూ ఇంక్‌ను ఎప్పుడు తీసుకొచ్చారు?

దేశంలో తొలిసారి ఎన్నికలు నిర్వహించిన సమయంలో ఎన్నికల సంఘం చాలా సమస్యలు ఎదుర్కొంది. వాటిలో ముఖ్యమైనది దొంగ ఓట్లు. ఒకసారి ఓటు వేసిన వాళ్లు మళ్లీ మళ్లీ వస్తుండటంతో వావటిని ఎలా అడ్డుకోవాలో తెలియక ఎన్నికల అధికారులు తలలు పట్టుకున్నారు. ఆ తర్వాత సుదీర్ఘ మేధో మథనం తర్వాత చేతి వేలిపై చెరిగిపోని సిరా గుర్తు వేయాలనే ఆలోచన వచ్చింది. అదే బ్లూ ఇంక్ పద్ధతి. దొంగ ఓట్లకు చెక్ పెట్టేందుకు తీసుకొచ్చిన ఈ బ్లూ ఇంక్ పద్ధతిని దశాబ్దాలుగా ఎలక్షన్ కమిషన్ అమలు చేస్తున్నది.1962 ఎన్నికల్లో తొలిసారిగా ఈ చెరగని సిరాను ఉపయోగించారు. సుకుమార్ సేన్ కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారిగా ఉన్నప్పుడు దీన్ని తీసుకొచ్చారు. అప్పట్నుంచి ప్రతి ఎన్నికల్లోనూ ఈ సిరాను వాడుతున్నారు. 2019 ఎన్నికల సమయంలో రూ.33 కోట్ల ఖర్చుతో 26 లక్షల వయల్స్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఉపయోగించింది. అయితే ఈసారి 26.55 లక్షల వయల్స్‌ను ఆర్డర్ చేసింది. దీనికోసం రూ.55 కోట్ల వరకు ఖర్చు చేసింది. ఎన్నికల సంఘం ఆర్డర్ చేసిన వయల్స్ ఒక్కో దాంట్లో 10 మిల్లీ లీటర్ల సిరా ఉంటుంది. ఒక్క సీసాతో దాదాపు 700 మంది ఓటర్ల వేళ్లపై సిరా గుర్తు వేయవచ్చు.

### ఎవరు తయారు చేస్తారు?

ఓటు వేసిన వారి చూపుడు వేలిపై రాసే ఈ స్పెషల్ ఇంక్‌ను భారత ఎన్నికల సంఘం మాత్రమే తయారు చేయిస్తుంది. మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ అనే సంస్థ ఒక్కటే ఈ ఇండెలబుల్ ఇంక్‌ను తయారు చేస్తుంది. దీని తయారీ ఫార్ములా చాలా రహస్యంగా ఉంచుతారు. ఎంపీవీఎల్ డైరెక్టర్లకు కూడా ఈ ఫార్ములా తెలియదు. కేవలం సంస్థలో పనిచేసే ఇద్దరు కెమిస్ట్‌లకు మాత్రమే ఈ ఇంక్ తయారీ విధానం తెలుసు. రిటైర్మెంట్ లేదా అనుకోని కారణాలు ఏర్పడినప్పుడు మాత్రమే.. నమ్మకస్తులైన తర్వాతి ఉద్యోగులకు ఈ ఫార్ములాను బదిలీ చేస్తారు.

### సిరా గుర్తు తొందరగా ఎందుకు చెరిగిపోదు!

ఈ సిరా తయారీకి సిల్వర్ నైట్రేట్ రసాయనాన్ని ఉపయోగిస్తారు. సిల్వర్ నైట్రేట్ ఈ సిరాను ప్రకృతిలో ఫొటోసెన్సిటివ్‌గా చేస్తుంది. దీని కారణంగా సూర్యరశ్మి తాకినప్పుడు ఈ సిరా ముదురు రంగులోకి మాత్రమే మారుతుంది. ఈ సిరా వేలిపై పూసినప్పుడు గోధుమ రంగులో ఉంటుంది. ఆ తర్వాత కొంత సమయానికి ముదురు ఊదా రంగులోకి.. ఆపై నల్లగా మారుతుంది. కాగా, ఈ సిరాలో వాడే సిల్వర్ నైట్రేట్.. మన శరీరంలోని ఉప్పుతో కలిసినప్పుడు అది సిల్వర్ క్లోరైడ్‌గా తయారవుతుంది. ఇది చర్మానికి అతుక్కుని ఉంటుంది. నీరు లేదా ఇతర రసాయనాల ద్వారా తొలగించలేకుండా తయారవుతుంది. చర్మ కణాలు పాతబడి.. మృతకణాలు ఒక్కొక్కటిగా రాలిపోయినప్పుడు మాత్రమే ఈ సిరా గుర్తు క్రమంగా అదృశ్యమవుతుంది.

### 25 దేశాలకు మన దగ్గరి నుంచే !

ఎన్నికల్లో ఉపయోగించే ఈ సిరాను కేవలం భారత్‌లో మాత్రమే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలు కూడా వాడుతున్నాయి. కెనడా, ఘనా, నైజీరియా, మంగోలియా, మలేసియా, నేపాల్, దక్షిణాఫ్రికా సహా 25కి పైగా దేశాలు మన సిరాను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని ఎంపీవీఎల్ కంపెనీ ఎండీ ఇర్ఫాన్ వెల్లడించారు.

# ఈపీఎఫ్ సొమ్మును ఎలా పొందాలి.. ఉద్యోగం వీడినవారు ఏం చేయాలి



ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) అనేది ఓ ప్రభుత్వ పథకం. రిటైర్మెంట్ తర్వాత వేతన జీవులకు సామాజిక భద్రత కల్పించడం కోసం ఉద్దేశించినది. ఉద్యోగాలు మారుతున్నప్పుడు.. ప్రస్తుత సంస్థ నుంచి కొత్త సంస్థకు మన ఈపీఎఫ్‌ను బదిలీ కూడా చేసుకోవచ్చు. అయితే ఉద్యోగం వీడిన తర్వాత మీ ఈపీఎఫ్‌ను విత్‌డ్రా చేసుకోవాలనుకుంటే తప్పక రెండు నెలలు వేచి ఉండాల్సిందే. కాగా, నిబంధనల ప్రకారం ఈ సమయంలో నెల రోజులపాటు నిరుద్యోగులుగా ఉంటే వారి ఈపీఎఫ్ సొమ్ములో 75 శాతం, రెండు నెలలు ఉద్యోగం దొరక్కపోతే మిగతా ఆ 25 శాతం సొమ్మునూ ఉపసంహరించుకోవచ్చు. ఇక ఈపీఎఫ్ విత్‌డ్రాయల్స్.. మీ ఉద్యోగ కాలం, ఇతరత్రా ఆదాయ వనరుల ఆధారంగా వర్తించే పన్నులకు లోబడి ఉంటాయి.ఐదేండ్లు కాకముందే మీ పీఎఫ్ ఖాతా నుంచి సొమ్మును తీసుకోవాలనుకుంటే పన్నులు వర్తిస్తాయి. అలా కాకుండా ఫామ్ 31 ద్వారా మీ పాత సంస్థ నుంచి కొత్త సంస్థలోకి ఈపీఎఫ్ ఖాతాను బదిలీ చేసుకుంటే కొంత కాలం తర్వాత సీనియారిటీ పెరిగి పన్నుల నుంచి తప్పించుకోవచ్చు. మీ ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలతో మీ యూనివర్సల్ అకౌంట్ నెంబర్ (యూఏఎన్)ను జత చేసుకుంటే ఆన్‌లైన్ విత్‌డ్రాయల్స్ సులభతరంగా ఉంటాయి.ఆన్‌లైన్‌లో మీ ఈపీఎఫ్ ఉపసంహరణ ఇలా..తొలుత యూఏఎన్, పాస్‌వర్డ్‌ను ఉపయోగించి మీ యూఏఎన్ మెంబర్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వండి.'ఆన్‌లైన్ సర్వీసెస్' ట్యాబ్‌పై క్లిక్ చేసి, మీకు అవసరమైన ఈపీఎఫ్ అడ్వాన్స్ విత్‌డ్రాయల్ ఫామ్‌ను పొందడానికి డ్రాప్-డౌన్ మెనూ నుంచి 'క్లెయిమ్ (ఫామ్-31, 19, 10సీ, 10డీ)' ఎంచుకోండిస్క్రీన్‌పై మీ సభ్యత్వ వివరాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మీ బ్యాంక్ ఖాతా నెంబర్‌లోని చివరి 4 నెంబర్లను ఎంటర్ చేసి, 'వెరిఫై'పై క్లిక్ చేయండి. ఆపై మరింత ముందుకెళ్లేందుకు 'యెస్'పై క్లిక్ చేయండి.'ఆన్‌లైన్ క్లెయిమ్ కోసం ప్రొసీడ్' ఆప్షన్‌పై క్లిక్ చేయండి.కొద్దిమేరకే నిధుల్ని తీసుకోవాలనుకుంటే 'పీఎఫ్ అడ్వాన్స్ (ఫామ్ 31)'ను ఎంచుకోండి.ఓ కొత్త ఫామ్ తెరుచుకుంటుంది. అందులో మీ అవసరాన్ని తెలియజేయాలి.సర్టిఫికేషన్‌పై టిక్ చేసి, మీ దరఖాస్తును సమర్పించాలి.ఈ సందర్భంగా మీరు నింపిన ఈపీఎఫ్ క్లెయిమ్ ఫామ్‌లో వివరాలకు అనుగుణమైన ధ్రువపత్రాలను జత చేయాల్సి రావచ్చు.ఒక్కసారి మీ విత్‌డ్రాయల్ విజ్ఞప్తి ఆమోదం పొందితే, మీ ఈపీఎఫ్ ఖాతా నుంచి నగదు మీరు సూచించిన బ్యాంక్ ఖాతాలో 15-30 రోజుల్లో జమవుతుంది.ఈ మేరకు మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com